# "ఆధ్యాత్మిక జ్ఞాన రూపి ఫిరంగి యొక్క గుండు"

**కబీర్, ఔర్ జ్ఞాన్ సబ్ జ్ఞానడి, తత్వజ్ఞాన్ సో జ్ఞాన్ | జైసే గోలా తోబ్ కా, కరతా చలే మైదాన్ ||**

అర్థమేమంటే వేదాల ప్రమాణ ప్రకారం పరమాత్మ భుమి మీద ప్రకటమై యదార్థమైన అధాత్మిక జ్ఞానాన్ని స్వయంగా తమ ముఖ కమలం నుండి మాటల(వాణి)లో చెప్పారు. ఏదైతే సూక్ష్మవేదం అంటే తత్వజ్ఞానం అనబడుతుందో, కబీర్ సాలెవారు పరమాత్ముడని వున్నది. వారు ఆధాత్మిక జ్ఞానాన్ని తన కబీరు(వాణి) మాటలో చెప్పారు. అది సూక్ష్మవేదం అంటే అది తత్వజ్ఞానం. ఇది సంపూర్ణ సత్యమైన ఆధ్యాత్మిక జ్ఞానము. దీని ముందు ఇతర జ్ఞానము అనగా నాలుగు వేదాలు(ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం), పద్దెనిమిది పురాణాలు, పదకొండు ఉపనిషద్లు, గీతా, ఖురాన్, బైబిల్ (తౌరేత్, జబూర్, ఇంజిల్) ల జ్ఞానము అసంపూర్ణము మరియు చిన్నదై యున్నది. వీటి ద్వారా(భ్రమ) అజ్ఞానము తొలిగిపోదు. కానీ కబీర్ గారి యొక్క జ్ఞానము పిరంగి యంత్రం యొక్క గుండు(తూటా)తో సమానము. అజ్ఞాన రూపి కోటను కూల్చి నామరూపాలు లేకుండా చేస్తుంది. అంటే అజ్ఞానాన్ని నాశనం చేస్తుంది. అంటే తత్వజ్ఞానాన్ని అర్థం చేసుకున్న తరువాత సాదకులకు, బక్తులకు, శ్రద్దాలులకు ఎటువంటి అనుమానాలు వుండవు.సంత్ రాంపాల్ దాస్ గారు ఈ కబీర్ అధ్యాత్మిక జ్ఞానము యొక్క గుండు(తూటా)తో ధర్మగురువుల యొక్క మరియు ఆచార్యుల యొక్క ఆధ్యాత్మిక జ్ఞానము అసంపూర్ణము మరియు చిన్నదని నిరూపించి యదార్థ జ్ఞానము బోదించారు. మరియు సిద్దపరచారు ఏమనంటే, కాశి నగరంలో కబీర్ వుండేవారు అతనే పూర్ణ ప్రభువు, సర్వంను సృష్టించినవారు మరియు పాలకుడు. సంక్షిప్త వర్ణన మునుముందు చదువుదాం:-

**సంత్ రాంపాల్ గారి ద్వారా చెయ్యబడిన ఆధ్యాత్మిక ఆవిష్కరణ = బట్ట నేయు కబీర్ పూర్ణ ప్రభువై ఉన్నారు.**

**(Spiritual Discovery = Kabir the weaver is Complete God)**

శ్రీ కృష్ణుడు అనగ శ్రీ విష్ణువు గారు సతోగుణం కేవలం మూడు లోకాలలో (స్వర్గము, భూమి మరియు పాతాళ లోకం) సతోగుణ విభాగానికి ప్రభువై ఉన్నారు. ఒక బ్రహ్మండంలో 14 లోకాలు ఉన్నాయి. బ్రహ్మ లోకం కూడా వీటికంటే వేరుగా ఉన్నది. అలాంటి అసంఖ్య (లెక్క లేనన్ని) బ్రహ్మండాలు ఉన్నాయి.

★పరమేశ్వర్ కబీర్ గారు అలాంటి అసంఖ్య బ్రహ్మండాలకి ప్రభువై వున్నారు. అన్ని ఆత్మలను మరియుబ్రహ్మండాలన్నిటినీ ఉత్పత్తి చేశారు. అందరి ధారణ-పోషణ చేయువారు, అందరి యజమాని అంటే వాసుదేవుడై యున్నారు. గీతా అధ్యాయం 3 శ్లోకం 15 లో యే సర్వగత్ బ్రహ్మ అని చెప్పబడిందో అది కబీర్ గారి గురించే చెప్పబడినది. అదే విదంగా గీతా అధ్యాయం 7 శ్లోకం 29 లో గీతా జ్ఞానదాత అంటే లోక వేదం ఆధారంగా శ్రీ కృష్ణుడు "తత్ బ్రహ్మ" యొక్క వర్ణణ వినిపించారు. అర్జునుడు గీతా అధ్యాయం 8 శ్లోకం 1 లో ప్రశ్నించారు "తత్ బ్రహ్మ" అంటే ఏమిటి? గీతను చెప్పేవారు దీనికి సమాదానం అధ్యాయం 8 శ్లోకం 3, 8, 9, 10 మరియు 20-22 లో మరియు గీతా అధ్యాయం 15 శ్లోకం 1-4 మరియు 16-17లో చెప్పారు.

★అధ్యాయం 8 శ్లోకం 3 లో అతడు పరమ అక్షర బ్రహ్మ అని చెప్పారు. అధ్యాయం 8 శ్లోకం 5 మరియు 7 లో నా భక్తి చెయ్యి నన్నే పొందుతావు అని చెప్పారు.

★గీతా అధ్యాయం 8 శ్లోకం 8, 9, 10 లో ఆ పరమ అక్షర బ్రహ్మ నా కన్న వేరై యున్నారు. ఎవరైతే ఆ పరమ దివ్య పురుషుని భక్తి చేస్తారో, అతడు వారినే ప్రాప్తి పొందుతారు.

★శ్లోకం 20-22 లో కూడా ఇతనినే వాస్తవానికి అవినాశి అని చెప్పారు ఎవరైతే సర్వప్రాణులు నాశనమైపోయినప్పటికీ కూడా నాశనం కారు. వారిని అనన్య భక్తి చేతనే ప్రాప్తించుకోగలము అని చెప్పారు.

★గీతను బోధించేవారు గీతా అధ్యాయం 7 శ్లోకం 24-25 లో తనకు తాను అవ్యక్తుడును అని చెప్పారు. ఇతనినే గీతా అధ్యాయం 15 శ్లోకం 16 లో క్షర పురుషుడు అని చెప్పారు మరియు గీతా అధ్యాయం 8 శ్లోకం 18-19 లో ఎవరినైతే అవ్యక్తుడని చెప్పారో గీతా అధ్యాయం 15 శ్లోకం 16 లో అక్షర పురుషుడు అని చెప్పారు. అయితే వీరద్దరు క్షర పురుషుడు ఇంకొకరు అక్షర పురుషుడు మరియు వీరి యొక్క అధీనంలోని సర్వ ప్రాణులు మరియు లోకాలు నాశనం కలవి అని చెప్పారు. అధ్యాయం 8 శ్లోకం 20-22 లో ఎవరినైతే అవ్యక్తుడని చెప్పారో, వీరు వేరే అవ్యక్త పురుషుడు అంటే గీతా అధ్యాయం 8 శ్లోకం 3 లో చెప్పిన పరమ అక్షర బ్రహ్మ పై ఇద్దరి కంటే వేరై యున్నారు, వీరద్దరి కంటే పైన వున్నారు.

అతడు సర్వమూ నాశనము అయినప్పటికీ నాశనం చెందదు. అతడే కబీర్ పరమేశ్వరుడు. ఇతడే వాస్తవంలో అవినాశి.

గీతా అధ్యాయం 15 శ్లోకం 17 లో చెప్పబడింది:- (ఉత్తమ పురుష:) శ్రేష్టమైన ప్రభువు అనగా పురుషోత్తముడు అయితే అధ్యాయం 15 శ్లోకం 16 లో చెప్పిన క్షర పురుషుడు అనగా గీతా జ్ఞానమును ఇచ్చే వారు మరియు అక్షర పురుషుడు అనగా అధ్యాయం 8 శ్లోకం 18-19 లో వారికంటే (తు) అయితే (అన్య:) అన్యుడు అనగా వేరైన వారు. అ(పరమాత్మా) పరమాత్మను గురించే(ఇతి) ఈ రకంగా (ఉదాహృత:) చెప్పి వున్నారు. (య:) అతడే (లోకత్రయమ్) మూడు లోకాలలో (ఆవిశ్య) ప్రవేశించి (బిభర్తి) అందరి యొక్క పాలన-పోషణ చేస్తారు. అతడే (అవ్యయ:) అవినాశి (ఈశ్వర:) పరమ పరమేశ్వరుడు.

వివరణ:- గీతా జ్ఞానము చెప్పేవారు స్పష్టముగా ఏమి చెప్పారంటే వాస్తవానికి అందరి యొక్క పాలన-పోషణ చేయువారు మరియు ఆ అవినాశి పరమ పురుషుడు అయితే నా కన్నా వేరై యున్నారు. అతడే పురుషోత్తముడు. గీతా జ్ఞానదాత గీతా అధ్యాయం 15 శ్లోకం 18 లో తన గురించి ఏమి చెప్పుకున్నారు అంటే నేను నా క్షేత్రంలో (క్షర పురుషుడి 21 బ్రహ్మాండాలలో) ఉన్న సర్వ ప్రాణుల కంటే ఉత్తముడను. ఇందుకోసమే నేను లోకవేదం అనగా వినిన-వినిపించిన జ్ఞానము ఆధారముతో పురుషోత్తమడుగా(ఉత్తమ పురుషుడుగా) ప్రసిద్ధుడను అయ్యాను.

గీతా జ్ఞానము బోధించే పౌరాణికుల అనుసారముగా శ్రీ కృష్ణుడు అనగా శ్రీ విష్ణువు తన స్థితిని స్పష్టముగా ఈ విదంగా చెప్పారు :-

గీతా అధ్యాయం 4 శ్లోకం 5 లో చెప్పబడింది ఏమిటంటే “ఓ అర్జునా ! నీవి మరియు నావి అనేక జన్మలు గతించి ఉన్నాయి. అధ్యాయం 2 శ్లోకం 12 లో ఏమి చెప్పారంటే నీవు మరియు ఈ రాజులందరూ ముందు కూడా జన్మించి యుండిరి, వర్తమానంలో కూడా జన్మించి ఉన్నారు మరియు అలా అని మనమందరమూ తరువాత జన్మించక పోవుట అనునది లేదు అంటే మన జనన-మరణములు జరుగుతూనే వుంటాయి. అధ్యాయం 10 శ్లోకం 2 లో స్పష్టముగా చెప్పబడింది ఏమిటంటే నా ఉత్పత్తి జరిగింది, కాని నా ఉత్పత్తి గురించి ఋషిజనులు మరియు దేవతలకు తెలియదు.

గీతా జ్ఞానము ఇచ్చేవారు తన కన్నా వేరైన అవినాశి మూడు లోకాలలో పాలన-పోషణ చేయువారు పరమ అక్షర బ్రహ్మా గురించి అయితే పైన చెప్పి యున్నారు. అతడే వాస్తవంలో అవినాశి మరియు పురుషోత్తముడు. సర్వానికి యజమానియై యున్నారు.

గీతా జ్ఞాన దాత అధ్యాయం 18 శ్లోకం 62 మరియు 66 లో అతని శరణులోకే వెళ్ళమని చెప్పారు. అతని కృప వలననే పరమ శాంతి యొక్క ప్రాప్తి మరియు సనాతన పరమ ధామం యొక్క ప్రాప్తి పొందగలమని చెప్పబడినది. దాని వర్ణనే గీతా అధ్యాయం 15 శ్లోకం 1-4 లో ఇలా చెప్పారు. సంసార రూపి రావి చెట్టు యొక్క మూలము(Root) పైకి ఉంది. అతడు పరమ అక్షర బ్రహ్మా. మూడు గుణాలు(రజోగుణం శ్రీ బ్రహ్మ గారు, సతోగుణం శ్రీ విష్ణువు గారు మరియు తమోగుణం శ్రీ శివ శంకర్ గారు) అయితే సంసార రూపి చెట్టు యొక్క శాఖలు అయి ఉన్నవి. ఏ మహాపురుషుడు అయితే సంసార వృక్షము యొక్క అన్ని బాగాల వివరణ ఇస్తారో (స: వేద్ విత్) అతడే వేదాల యొక్క తాత్పర్యం తెలిసినవారు. అంటే తత్వదర్శి సంత్. ఈ తత్వదర్శి విషయంలో గీతా అధ్యాయం 4 శ్లోకం 32 మరియు 34 లో చెప్పబడినది ఏమిటంటే ఆ పరమ అక్షర బ్రహ్మా యొక్క వివరణ తత్వజ్ఞానంలో అనగా (బ్రహ్మణ: ముఖే) ఆ సచ్చిదానంద ఘన బ్రహ్మా గారే తన ముఖ కమలం ద్వారా చెప్పిన వాణిలో విస్తారముగా చెప్పి యున్నారు. ఆ జ్ఞానాన్ని తత్వదర్శి సంత్ ల నుండి తెలుసుకో. కబీర్ పరమేశ్వర్ గారు సశరీరంగా భూమి మీదకి ప్రకటితం అయ్యి యదార్ధ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని తన కబీర్ వాణి (వేదాలలో కవిర్గిర్భి:) ద్వారా ఉచ్చారణ చేసి చెప్తారు. ఏమి చెప్పారంటే:-

కబీర్ అక్షర్ పురుష్ ఏక్ పేడ్ హై, క్షర్ పురుష్ వాకీ డార్ | తీనోం దేవా శాఖా హై పాత్ రూప్ సంసార్ ||
కబీర్ హమ్ హీ అలఖ్ అల్లాహ్ హై, మూల్ రూప్ సంసార్ | అనంత్ కోటి బ్రహ్మాండోమ్ కా మై హీ సిరజన్హార్ ||

అర్థమేమిటంటే కబీర్ పరమేశ్వర్ గీతా అధ్యాయం 15 ను పై ఈ రెండు పద్యాలు ద్వారా తెలియపరిచారు. ఏమి చెప్పారంటే సంసార రూపి ఒక వృక్షము ఉంది. దీని మూలము(Root) అయితే నేనే అనగా పరమ అక్షర పురుషుడును. మరియు కాండము అక్షర పురుషుడు. ఆ కాండము నుండి అనేక లావు పాటి కొమ్మలు వస్తాయి. వాటిలో ఒక కొమ్మ క్షర పురుషుడు, ఆ లావు పాటి కొమ్మకు గల మూడు శాఖలను రజోగుణం బ్రహ్మ, సతోగుణం విష్ణువు మరియు తమోగుణం శివ గా తెలుసుకోండి. ఆ శాఖలకు గల ఆకులను సంసారంలోని ప్రాణులుగా తెలుసుకోండి, చూడండి సంసార వృక్షము యొక్క చిత్రము:-




పైకి వేర్లు క్రిందకి రెమ్మలు గల తలక్రిందులుగా
వ్రేలాడదీయబడిన సంసార రూపి వృక్షము

గీతా అధ్యాయం 15 శ్లోకం 17 లో స్పష్టము చేయబడినది ఏమిటంటే అందరి యొక్క ధారణ-పోషణ చేయువారు అవినాశి పరమాత్మ అయితే శ్లోకం 16 లో చెప్పిన క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడి కన్నా వేరై యున్నారు. అతడే అందరి ధారణ-పోషణ చేస్తారు. అతడే పరమ పురుషుడు అనగా పురుషోత్తముడు వారినే పరమాత్మ అని అంటారు. దీని వలన తెలిసినదేమంటే పూర్ణ పరమాత్మ అయితే గీతా జ్ఞాన దాత అనగా పౌరాణికుల అనుసారముగా శ్రీ కృష్ణుడు అనగ శ్రీ విష్ణువు కంటే వేరై యున్నారు.

కబీర్ పరమేశ్వరులు తన స్థితిని ఈ విదంగా వివరించారు:-

కబీర్, అవధూ అవిగత్ సే చల్ ఆయా, మేరా భేద్ మరమ్ నా పాయా |

నా మేరా జన్మ్ నా గర్భ్ బసేరా బాలక్ బన్ దిఖ్లాయా | కాశీ సహర్ జల్ కమల్ పర్ డేరా తహాం జులాహె నే పాయా ||

మాతా-పితా మేరే కఛు నాహీం, నా మేరే ఘర్ దాసీ | జులాహె కా సుత్ ఆన్ కహాయా, జగత్ కరే మేరీ హాంసీ ||

పాంచ్ తత్వ్ కా ధడ్ నహీం మేరే జానుం జ్ఞాన్ అపారా | సత్ స్వరూపీ నామ్ సాహెబ్ కా వో హీ నామ్ హమారా ||

అధర్ ద్వీప్ గగన్ గుఫా మే తాహా నిజ్ వస్తు హమారా | తేరా జ్యోతి స్వరూపీ అలఖ్ నిరంజన్ ధర్తా ధ్యాన్ హమారా ||

హాడ్ చామ్ లహు నా మేరే కోయీ జానే సత్ నామ్ ఉపాసీ | తారణ్ తరణ్ అభయ్ పద్ దాతా మై హుం కబీర్ అవినాశీ ||

భావార్థము:- పరమేశ్వర్ కబీర్ గారు తన వివరాలు తనే స్వయంగా చెప్పారు. ఒక సమయంలో గోరఖ్ నాద్ గారు అలఖ్ నిరంజన్ వారి నినాదాలు చేస్తూ వుండేవారు, తమోగుణ శివుని ఉపాసకులుగా వుండేవారు, ఆ గోరఖ్ నాదుడు కబీర్ సాహెబ్ గారితో జ్ఞాన చర్చ చేశారు. అందులో వోడిపోయాడు. తరువాత సిద్దులను ప్రయోగించాడు. అందులోను కబీర్ గారితో వోడిపోయాడు. అప్పుడు గోరఖ్ నాద్ గారు ప్రశ్నించారు ఏమనంటే నా ఎదుట ఇప్పటి వరుకు ఎవరూ గాని నిలబడిన వారు లేకుండెను. మీరు ఎక్కడి నుండి వచ్చారు. శ్రీ గోరఖ్ నాద్ గారి ప్రశ్నకు జవాబు శబ్దం లో ఇచ్చారు. ఏమని చెప్పారంటే ఓ అవధూత్ ! (గోరఖ్ నాద్ గారు ఒక వస్త్ర రూపమైన పరదాను గోచిగా నడుముకు కట్టుకునే వారు. అలాంటి వేషదారణ ధరించే వారిని సంత్ బాషలో అవధూత్ అని అంటారు. కబీర్ గారు ప్రేమతో అవధూత్ అని చెప్పి సంబోదించారు.) నేను అవిగత్ స్తాన్ అంటే ఆ స్థానము యొక్క బేదము నాకు తప్ప ఎవ్వరికీ తెలియదు, ఆ స్తానము యొక్క గతి(స్థితి) ఎవ్వరూ తెలుసుకోలేరు, నాకు మాత్రమే తెలుసు. అక్కడి నుండి సశరీరముగా వచ్చాను. కాశీ నగరంలో ఒక సరోవరంలో కమలం పువ్వు మీద బాలుడి రూపాన్ని ధరించి ప్రకటితమయ్యాను. అక్కడి నుండి 'నీరు' అనే పేరు గల బట్టలు నేయువాడు ఎత్తుకొని వచ్చారు. ఈ కారణం చేత నేను బట్టలు నేయు వాడి కుమారుడని పిలవ బడ్డాను. ఉన్నత కులస్తులు నన్ను బట్టలు నేయు వాడు అని చెప్పి ఎగతాళి చేసేవారు. నా జ్ఞానం మీద మనస్సు పెట్టే వాళ్ళు కాదు. నా జననం జరగలేదు. నేను ఎటువంటి తల్లి యొక్క గర్భంలో ఉండలేదు. నాకు ఎటువంటి తల్లి-దండ్రులు మరియు (దాసీ) బార్య లేదు. నా శరీరం ఐదు తత్వాలకు సంబందించినది కాదు. ఇది ఏక తత్వవంతో కలసిన ప్రకాశితమై యున్నది. పరమేశ్వర్ కబీర్ గారు విదేహుడు అంటే అన్నింటి కన్నా బిన్నమైన అలౌకిక శరీర యుక్తమై యున్నాడు. కబీర్ పరమేశ్వర్ గారు ఏమంటున్నారంటే అధర్ అంటే పైన ఆకాశంలో ఒక భవర్ గుహ ఉన్నది. అది నా లోకమునకు పోవు మార్గము. అక్కడ ఒక విశేషమైన ధ్వని వినపడుతూ వున్నది. ఓ గోరఖ్ నాథ్ ! తమరి యొక్క అలఖ్ నిరంజన్ అంటే క్షర బ్రహ్మ కూడా నా పూజ చేస్తారు.

{ప్రమాణం:- గీతా జ్ఞానము ఇచ్చేవారు క్షర బ్రహ్మ అధ్యాయం 18 శ్లోకం 64 లో ఏమని చెప్పారంటే ఆ పరమేశ్వరుడు ఎవరి శరణులోకి అయితే పొమ్మని గీతా అధ్యాయం 18 శ్లోకం 62 లో చెప్పారో, నా ఇష్ట భగవానుడు అంటే నేను కూడా అతని యొక్క భక్తుడును.}

ఎలా అయితే వేదాలలో కవిర్దేవ్, కురాన్ లో అల్లాహ్ కబీర్ మొదలైన యదార్థ నామాలు పరమాత్మ పేర్లుగా చెప్పారు. కబీర్ గారు ఏమన్నారంటే ఏదైతే పరమాత్మ యొక్క వాస్తవిక నామం ఉన్నదో, అదే నా కబీర్ నామము.

నేను సంపూర్ణ ఆధ్యాత్మిక జ్ఞానము తెలిసినవాడను. నా గురించి ఎవరైనా సత్యనామాన్ని అంటే సత్యమైన భక్తి మంత్రమును జపము చేయు వానికి మాత్రమే తెలుసు. నేను జీవునికి పూర్ణ మోక్షంను ప్రసాదించి నిర్భయున్ని చేస్తాను. కబీర్ అనే నేను అవినాశిని(నాశనం లేని వాడను).

నిర్దారణ:- ఈ వివరణ ద్వారా స్పస్టముగా తెలిసినదేమంటే శ్రీ కృష్ణుడు తనకు తాను నాశనం పొందువాడను అని చెప్పారు. పరమాత్మ కబీర్ గారు తనకు తాను అవినాశినని చెప్పారు.

కబీర్ గారు ఏమని చెప్పారంటే:-

కబీర్ బేద్ మేరా భేద్ హై మై నా బేదన్ కే మాహీ | జోన్ భేద్ సే మై మిలూ, చారోం బేద్ జానతే నాహీ ||

భావార్ధము:- కబీర్ పరమేశ్వర్ గారు ఏమి చెపుతున్నారంటే నాలుగు వేదములు నా మహిమతో నింపబడి వున్నవి. కాని నా ప్రాప్తి పొందే విధి ఈ వేదాలలో (ఋగ్వేదము, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణవేదము) లేదు. నా ప్రాప్తి పొందే విధి "సూక్ష్మవేదం" అంటే తత్వజ్ఞానం లో వర్ణించబడి యున్నది. ఆ జ్ఞానము వేద జ్ఞానము కన్నా వేరై యున్నది.

ప్రమాణం కోసం వేదాలలోని కొన్ని మంత్రాలను ప్రస్తావిస్తాను:-

ఎలా అంటే కబీర్ పరమేశ్వర్ గారు పైన చెప్పిన వాణిలలో స్వయంగా చెప్పినది ఏమిటంటే నేను పై లోకం నుండి నడచి భూలోకంకు వచ్చాను. నా ఈ బేదంను ఎవరూ తెలుసుకోలేరు. సంత్ గరీబ్ దాస్ గారు ఏమని చెప్పారంటే:-

గరీబ్, అజబ్ నగర్ మే లే గయా ముఝ్కో సత్గురు ఆన్ | ఝిలకే బింబ్ అగాద్ గతి సూతే చాదర్ తాన్ ||

అర్ధమేమనగా గరీబ్ దాస్ సంత్ గారు చెప్పినదేమంటే, సత్గురు కబీర్ గారు పై లోకం నుండి నడిచి పృథ్వీ లోకం మీదకు వచ్చి నన్ను తనతో కూడా పైన ఒక అధ్భుత నగరము అనగా లోకంలోకి తీసుకెళ్ళారు, నేను ఎటువంటి చింతలు లేనివాడను అయ్యాను. ఎలాగని అంటే మృతి చెందిన తరువాత ఎక్కువ సుఖదాయి అయిన సుఖ సాగర సత్యలోకం లోకి సత్భక్తి చేసి వెళ్ళి పోతాను.

వేదాలు కూడా ఇదే చెపుతున్నాయి ఏమనంటే పరమేశ్వరుడు పై లోకంలో విరాజితులై వున్నారు. అక్కడి నుండి నడిచి భూమి మీదకు వస్తారు. మంచి ఆత్మలకు దర్శన మిస్తారు. వారికి ఉపదేశంను ఇస్తారు. యథార్థ ఆధ్యాత్మిక జ్ఞానము మరియు తన నోటి ద్వారా వాణిలను ఉచ్చరించి చెపుతారు, దీనినే తత్వజ్ఞానము(సూక్ష్మవేదం) అంటారు.

ప్రమాణం:- ఋగ్వేదం మండలం 9 సూక్తం 54 మంత్రం 3 :-

అయం విశ్వాని తిష్టతిమ్ పునానోమ్ బువనోపరి సోమ: దేవ: న సూర్య: |

అర్ధమేమనగా ఏ విదంగా అయితే సూర్యుడు పైన ఆకాశంలో వుండి సర్వానికి ప్రకాశము మరియు వేడిని ప్రసరిస్తాడో, అలాగే ఈ అమర పరమేశ్వరుడు అందరినీ పవిత్రం చేస్తూ సంపూర్ణ బ్రహ్మాండాల యొక్క పై బాగంలో (తిష్టతి) ఆసీనులై యున్నారు. అంటే ఒక స్థానము మీద కూర్చొని వున్నారు.

ఋగ్వేదం మండలం 9 సూక్తం 86 మంత్రం 26 :-

ఇందు: పునాన: అతి గాహతే మృయ: విశ్వాని కృణవన్ సుపథాని యజ్యవే |
గా: కృణవాన: నిర్జినమ్ హర్యత్ కవిర్ అత్యో న క్రీలన్ పరివారమ్ అర్యతి || (26)

అర్ధమేమంటే యజ్ఞము అనగా ధార్మిక అనుస్టానము అంటే పూజ చేసే భక్తుల కొరకు పరమేశ్వరుడు అన్ని దారులూ సులభం చేస్తూ వారి కష్టాలను తీరుస్తాడు మరియు సాధకుని యొక్క పాపాలను నాశనం చేసి శుద్ధ పరుస్తాడు. తన తేజోమయ రూపాన్ని సరళం చేసి అంటే సాధారణ ప్రకాశయుక్తుడుగా మారి కవిర్దేవ్ అంటే కవీర్ పరమాత్మ విద్యుత్ అనగా ఆకాశ మెరుపులాగా సమాన గతితో నడిచి వస్తారు. మెరుపులాగా వ్యవహరిస్తూ శ్రేష్టమైన పురుషులు అనగా మంచి భక్తాత్మలకు దర్శన మిస్తారు.అతడు కవిర్ అనగా కవిర్దేవ్.

ఋగ్వేదం మండలం 9 సూక్తం 82 మంత్రం 1 :-

అసావి సోమ: అరూష: వృషా హరి: రాజేవ్ దస్మ: అభి గా అచిక్రదత్ |
పునాన: వారమ్ పర్యేతి అవ్యయమ్ శ్యేన: న యోని గ్రతవంతమ్ ఆసదమ్ || (1)

అర్ధమేమనగా ఎవరైతే అందరి ఉత్పత్తి చేయువారూ తేజోమయ శరీర యుక్త పరమేశ్వరుడు అనగా ఆధాత్మిక జ్ఞానము మరియు సుఖాల వర్షంను కురుపించే వారు, పాపాలను నాశనం చేయువారు వున్నారో, అతడు(రాజేవ్) రాజుతో సమానముగా (దస్మ:) దర్శనీయులు. అనగా అ పూర్ణ పరమాత్మ పైన తన నిజలోక రాజధానిలో సింహాసనం మీద ఆశీనులై యున్నారు. అతని రూపము చూడటానికి రాజుతో సమానముగా వున్నది. ఆ పరమేశ్వరుడే అక్కడి నుండి నడిచి భూమి మొదలైన లోక-లోకాంతరాలలో జ్ఞానము తెలియ జేయడానికి వస్తారు.

అతని అమృతవాణి మారుమ్రోగు చున్నది. అతడు(వారమ్) వరణీయ పురుషులు అనగా శ్రేష్టమైన ఆత్మలకు ఎవరైతే దృఢ భక్తులుగా ఉంటారో, తన అమృత వాణిల ఆశీర్వాదంతో పవిత్రం చేస్తూ అనుగ్రహిస్తారు. ఏ విదంగా అయితే (శ్యేన:) ఆకాశీయ మెరుపు స్నేహ స్థానాన్ని ఆధారంగా చేసుకొని ప్రాప్తిస్తుందో, అదే విదంగా పరమేశ్వరుడు తన ప్రియ పాత్రులకు ప్రాప్తిస్తాడు.

భావార్థము:- పరమాత్మ అన్నిటికన్నా పైన ఉన్న సత్యలోకం లో సింహాసనం మీద ఒక సామ్రాటు లాగా తలపై ముకుటము, పైన ఛత్రము ధరించి యున్నారు. గుండ్రముగా ఉన్న ఒక భవనములో కూర్చోని వున్నారు. పరమాత్మ చూడటానికి రాజుతో సమానముగా, నర్ అనగా మనుష్య ఆకారంలో వున్నారు. ఏ విదంగా అయితే ఆకర్షిత ధాతువు మీద ఆకాశీయ మెరుపు పడుతుందో, ఈ విదంగానే పరమాత్మ తన రాజధాని నుండి నడిచి భూమి మొదలైన లోకాల మీదకు వస్తారు. ఎవరైతే దృఢ భక్తులు ఉంటారో, ఆ మంచి ఆత్మలకు దర్శనమిస్తారు. వారికి యథార్థమైన ఆధ్యాత్మిక జ్ఞానము అంటే తత్వజ్ఞానమును ఉపదేశిస్తారు.

కబీర్ పరమేశ్వర్ గారు క్రింద చెప్పబడిన తన దృఢమైన భక్తులకు పై నుండి వచ్చి కలిశారు :-

1. సేట్ ధర్మదాస్ గారు గ్రామం -బాంధవగడ్ (మధ్యప్రదేశ్).
2. శ్రీ నానక్ దేవ్ గారు సిక్కు ధర్మ ప్రవర్తకుడు.
3. శ్రీ దాదూ గారు.
4. సంత్ గరీబ్దాస్ గారు, గ్రామం-చుడానీ, జిల్లా-ఝజ్జర్, హరియాణా.
5. శ్రీ మలుక్ దాస్ గారు.
6. శ్రీ ఘీసా దాస్ గారు, గ్రామం-ఖేఖడా, జిల్లా-బాగ్పత్, ఉత్తరప్రదేశ్.

విచారణ :- నాలుగు వేదాలు(ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణవేదం) పరమాత్మ యొక్క పరిచయము తెలుపుతాయి. పరమాత్మ ఎలా వుంటారు? ఏమి లీలలు చేస్తారు? ఎక్కడ వుంటారు? అతనిని పొందడానికి గల విధి అంటే సాధన ఎలాంటిది? నాలుగు వేదాలను హిందూ ధర్మ సనాతన పంత్ లవారు సత్య జ్ఞానము యొక్క మూలంగా బావిస్తారు. పైన చెప్పిన లేక ఇకముందు ఏవైతే వేద మంత్రాలు చెప్పబడుతాయో, వీటిలో స్పష్టముగా వున్నదేమంటే పరమాత్మ అలాంటి లీలలను చేస్తారు. వేదాలలో వర్ణించిన పరమాత్మ యొక్క లక్షణాల లో కేవలం కబీర్ పరమేశ్వర్ బట్టలు నేయువారు(ధాణక్-కోలి) మాత్రమే సరి తూగుతారు. వేదాలలో కవిర్దేవ్ నామము కబీర్ పరమేశ్వర్ గురించే భోదిస్తున్నాయి. ఇందువలననే కబీర్ సాలెవారు పూర్ణ పరమాత్మ. **(Kabir the weaver is complete God.)**

ఋగ్వేదం మండలం 9 సూక్తం 82 మంత్రం 2 :-

కవిర్వేధస్య పర్యేషి మాహినమ్ అత్య: న మృష్ట: అబి వాజమ్ అర్షసి |
అపసేధన్ దురితా సోమ మృలయ గృతమ్ వసాన:పరియాసి నిర్ణిజమ్ || (2)

అర్థమేమనగా ఓ పరమేశ్వరా ! తమరు ఉపదేశం ఇవ్వడానికి అంటే ఆధ్యాత్మిక మరియు సంసారిక జ్ఞానము అనగా తత్వజ్ఞానము చెప్పాలనే కోరిక తో మహాపురుషులకు ప్రాప్తిస్తారు. మీ పై లోకం నుండి నడిచి వచ్చి వారిని కలుస్తారు. మీరు అత్యంత గతిశీల పదార్థముతో సమానముగా తీవ్రగామి అయి అనగా వేగముతో నడిచి మా ఆధ్యాత్మిక అనుష్ఠానాలలో తప్పక చేరుకుంటారు. తమరు కవిర్దేవ్ అనగా కబీర్ ప్రభువులు. {వేదాలలో పరమేశ్వరుని యొక్క వాస్తవిక నామము ఏదైతే ఉందో, అది వారి శరీరము పేరు. వారు కవిర్దేవ్ అని రాశారు. మనము మరియు పూర్వపు సంత్ లందరూ 'వ' ని 'బ' అని పలుకుతారు. ఎలాగంటే వేద్ ను బేద్ గా పలుకుతారు. ఇదే విదంగా వేదాలలో రాసిన కవిర్దేవ్ ను కబీర్ పరమాత్మ అని పలకడం మొదలు పెట్టారు. పరమాత్మ కుడా సంత్ లకు ఇదే నామముతో తన పరిచయం ఇచ్చారు. ముసల్మాన్ ధర్మ ప్రవర్తకుడు హజరత్ మహమ్మద్ గారిని కూడా కబీర్ పరమేశ్వర్ కలిశారు. వారికి కూడా తన పేరు కబీర్ అల్లాహ్ అని చెప్పి యుండిరి. ఆ పేరు నే అల్లాహ్ అకబీర్, అల్లాహ్ అకబర్, అల్లాహ్ కబీరన్ మొదలగు పేర్లతో ఉచ్చరిస్తారు.} ఓ కవిర్దేవ్ అనగా కబీర్ పరమేశ్వరా ! తమరు శుద్ధ స్వరూపులు, పాపాలను నాశనం చేయువారు. మా పాపాలను దూరం చేయండి. ఏ పాపాల కారణం చేత జీవుడు కష్టాన్ని అనుభవిస్తాడో, వాటిని సమాప్తం చేయండి. ఈ శక్తి కేవలం కవిర్దేవ్ అయిన తమరిలో ఉంది. తమరు ఎలా అయితే మీ లీలలు చేస్తారో, అటువంటి లీలలు చేసి అనగా సశరీరులుగా ప్రకటితమై మా యొక్క సుఖ-దు:ఖాలు తెలుసుకోండి.

ఋగ్వేదం మండలం నెం. 9 సూక్తం 96 మంత్రం 17 :-

శిశుం జజ్ఞానమ్ హర్యతమ్ మృజంతి శుమ్భన్తి వహిన్ మరుత: గణేన్ |
కవిర్ గిర్భి కావ్యేనా కవి: సంత్ సోమ: పవిత్రమ్ అత్యేతి రేభన్ || (17)

అర్థమేమనగా పరమేశ్వర్ కబీర్ గారు తన ప్రియ భక్తుడు ధర్మదాస్ గారు మరియు ప్రియ దృఢమైన భక్తుడు గరీబ్ దాస్ గారికి చెప్పియుండిరి ఏమనంటే నేను నాలుగు యుగాలలో (సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం మరియు కలియుగం) సశరీరముగా ప్రకటితం అవుతాను. సంసారంలో ప్రకటితం అవడానికి రెండు రకాల లీలలు చేస్తాను:-

1. మొదటి లీల:- ప్రతి యుగంలో శిశువు అనగా నవజాత బాలకుడుగా మారి కమలము పువ్వు మీద ప్రకటితం అవుతాను. అక్కడి నుండి సంతానము లేని దంపతులు నా యొక్క గుప్త ప్రేరణతో తమ ఇంటికి తీసుకొని పోతారు. పెద్దవాడైనట్టు లీల చేసి నేను తత్వజ్ఞానాన్ని నా ముఖ కమలంతో చెప్పి వినిపిస్తాను. ఏదైతే కబీర్ వాణి ద్వారా (వేదాలలో కవిర్ గిర్భి) కావ్యేనా అంటే కవిత్వాలతో పద్యాలు, చౌపాయిలు, శబ్దోం అంటే కవితల రూపంలో చెప్పడం కారణంగా నేను కవి అనే ఉపాధిని కూడా ప్రాప్తిని పొందుతాను. కాని నేను పూర్ణ పరమాత్ముడను. {కబీర్ వాణి =హం హీ అలఖ్ అల్లాహ్ హై, మూల్ రూప్ కర్తార్ | అనంత కోటి బ్రహ్మాండ్ మె మై హీ సిరజన్ హార్ || అర్థమేమనగా కబీర్ గారు 600 సం,, పూర్వం చెప్పిన కబీర్ వాణిలో చెప్పిన దేమంటే నేను ఆ అలఖ్ అల్లాహ్ ను అతనిని ఎవరూ గుర్తు పట్టలేరు. నేనే సంసార రూపి వృక్షము యొక్క మూలము(Root)ను. అంటే అందరి ధారణ-పోషణ చేయు వాడను. సర్వ బ్రహ్మాండాల ఉత్పత్తి కూడా నేనే చేశాను.}

ఋగ్వేదం మండలం 9 సూక్తం 96 మంత్రం 18లో స్పష్టముగా వుంది అది ముందు చెప్పబడుతుంది.

2. రెండవ రకమైన లీల:- నేను(కబీర్) ఎప్పుడైనా , ఏ సమయంలోనైనా సాధువు రూపంలో ప్రకటితమై మంచి ఆత్మలను కలుస్తాను. వారికి సత్యమైన ఆధ్యాత్మిక జ్ఞానము తెలియజేస్తాను. {ఎవరెవరికి పరమాత్మ కలియుగంలో కలిశారో, వారి పేర్లు ఇంతకు ముందే వ్రాయబడింది. శిశువు రూపంలో ప్రకటిత మయ్యే సందర్భంలో ఈ సందేశం తెలియ జేయబడుచున్నది.} కబీర్ గారు చెప్పారు ఏమనంటే నేను నాలుగు యుగాలలో శిశువు రూపము యొక్క లీల చేస్తాను.

సత్ యుగ్ మే సత్ సుకృత్ కహ్ టేరా, త్రేతా నామ్ మునిందర్ మేరా |
ద్వాపర్ మే కరుణామయ్ కహాయా, కలయుగ్ నామ్ కబీర్ ధరాయా ||

అంటే కబీర్ గారు చెప్పారు ఏమనంటే సత్యయుగంలో నా పేరు "సత్ సుకృత్" గా ఉండెను. త్రేతాయుగంలో మునీంద్ర పేరు ఉండెను. ద్వాపరయుగంలో కరుణామయుడును మరియు కలియుగంలో నేను కబీర్ నామము ధారణ చేశాను.

ఋగ్వేదం మండలం 9 సూక్తం 96 మంత్రం 17 లో చెప్పబడింది ఏమిటంటే:-

సరళార్థము :- (శిశుమ్ జజ్ఞానమ్ హర్యతమ్ ) పరమేశ్వర్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో అంటే తన సునియోజిత కార్యక్రమము అనుసారంగా తత్వజ్ఞానం చెప్పాలనే ఉద్దేశ్యంతో శిశువు రూపములో ప్రకటితం అవుతారు. ఆ బాలుని యొక్క తేజస్సు ఎక్కువగా వుంటుంది. పెద్దవాడై తత్వజ్ఞానం బోధిస్తారు. వారి జ్ఞానాన్ని విని (మరుతో గణేన్) భక్తుల యొక్క సమూహాలు ఆ పరమాత్మ యొక్క అనుచరులుగా మారిపోతారు. ఆ భక్తుల ద్వారా పరమాత్మ యొక్క మహిమ చెప్పబడుతుంది. (మృజంతి శుమ్భన్తి) పరమాత్మ ద్వారా చెప్పబడిన తత్వజ్ఞానము బుద్ధిమంతులైన వ్యక్తులకు అర్థమవుతుంది. అది చాలా సుభాలకు కారణమవుతుంది. ఆ సాధన(వహిన్) శీఘ్రముగా లాభాలను ఇచ్చేటటువంటిది. (కవి: సోమ) అమర పరమాత్ముడు కవిర్దేవ్ తత్వజ్ఞానాన్ని (కావ్యేనా) కవిత్వాలలో అంటే శబ్దములు, పద్యాలు, చౌపాయిల రూపంలో (పవిత్రమ్) పవిత్రమైన (కవిర్ గిర్భి) కవీర్ వాణి ద్వారా అనగా కబీర్ వాణి ద్వారా (అత్యేతి రేభన్ సన్) పెద్దగా గట్టి శబ్దంతో అరిచి-అరిచి చెప్పి వినిపిస్తూ లీల చేస్తారు. ఎక్కడైనా బజారు మధ్యలో లేదా నాలుగు రోడ్ల కూడలి దగ్గర నిలబడి పాటల రూపంలో పాడి చెప్పడం మొదలు పెడతారు. తరువాత మంత్రం 18 లో ఏమి చెప్పారంటే ఈ కారణం చేతనే పరమాత్ముడు ఒక ప్రసిద్ధ కవి పదవిని ప్రాప్తించుకుంటారు.

ఋగ్వేదం మండలం నెం. 9 సూక్తం 96 మంత్రం 18

ఋషిమనా య ఋషికృత్ స్వర్షా: సహస్రణీథ్: పదవీ: కవినామ్ |
తృతీయమ్ ధామ్ మహిషః సిషాసన్ సోమ: విరాజమ్ అనురాజతి స్తుప్ || (18)

అర్థమేమనగా (య) ఎవరైతే సంత్ లేదా ఋషి రూపంలో ప్రకటితమైన (ఋషికృత్) ఋషి ద్వారా రచించబడిన (సహస్రణీథ్:) వేల సంఖ్యలలో వాణి (ఋషిమనా) సాదు స్వభావంతో కూడిన భక్తుల కొరకు ( స్వర్షా:) స్వర్గముతో సమానమైన సుఖదాయక మవుతుంది. దాని కారణంగానే ఆ పరమాత్ముడు (కవినాం పదవి:) ప్రసిద్ది కవులలో కవి పదవిని కుడా ప్రాప్తి పొందుతారు. అంటే తత్వజ్ఞానాన్ని పద్యాలు, చౌపాయిలు, శబ్దాల రూపంలో వాణిలను చెప్పడం వలన పూర్ణ పరమాత్మను కవి అని కుడా అంటారు. అయినా అతడు (సోమ సన్) అమర పరమాత్ముడు అవుతారు. ఆ పరమాత్మ (మహిష:) పెద్ద పృద్వీ మీద అంటే సత్యలోకంలో (తృతీయమ్ ధామ్) మూడవ ప్రస్ట్ అంటే బాగం మీద (సిషాసన్) అందరిని పాలించు కోరికతో (అనురాజతి) తేజోమయ శరీర యుక్తుడై (స్తుప్) గుండ్రటి వలయంతో కూడిన భవనంలో (విరాజమ్) ఆశీనులై వున్నారు. అక్కడ రాజుతో సమానముగా కూర్చొని వున్నారు. ఋగ్వేదం మండలం -9 సూక్తం 54 మంత్రం 3 లో కూడా ప్రమాణం వుంది ఏమనంటే పరమాత్మ (విశ్వాని భువనోపరి తిష్టంతి) సంపూర్ణ బ్రహ్మాండాల యొక్క పై బాగంలో కూర్చొని వున్నారు.

ఋగ్వేదం మండలం 9 సూక్తం 95 మంత్రం 2 :-

హరి: సృజాన: పథ్యాం ఋతస్య ఇయర్తి వాచం అరితేవ నావం |
దేవ: దేవానాం గుహ్యాని నామ అవిష్కృణోతి బర్హిషి ప్రవాచే ||

అర్థమేమనగా (హరి: సృజాన:) ఆ మూల పరమాత్ముడు తన అన్య సరల శరీరాన్ని ధారణ చేసుకొని భూమి మీద ప్రకటితం అవుతూ (ఋతస్య పథ్యాం వాచం) వాణిల ద్వారా భక్తి యొక్క సత్యమార్గాన్ని బోదిస్తారు మరియు భక్తులకు (ఇయర్తి) సత్య సాధన చెయ్యమని ప్రేరణ చేస్తారు. పరమాత్మ ద్వారా చెప్పబడిన సత్య సాధన సాధకునికి ఎలా అయితే (అరితేవ నావం) పడవ నదిని దాటిస్తుందో అలాంటి భవసాగరం నుండి దాటిస్తుంది. (దేవానాం దేవ:) దేవతలందరికి దేవుడు అంటే సర్వ ప్రభువులకీ ప్రభువు అంటే పరమేశ్వరుడు (బర్హిషి ప్రవాచే) వాణి రూపి యజ్ఞము కోసం అంటే తత్వజ్ఞానము ద్వారా (గుహ్యాని) గుప్తము (నామ) భక్తి యొక్క నామములు అంటే మంత్రాల యొక్క (అవిష్కృణోతి) ఆవిష్కరణ చేస్తారు. అంటే ఆ యదార్ధ భక్తి మంత్రము ప్రచురిత గ్రంథాలలో వుండవు, వాటిని ప్రకటితం చేస్తారు.

కబీర్ పరమేశ్వర్ గారు తన అమృత వాణిలో (తత్వజ్ఞానంలో) ఏమి చెప్పారంటే:-

సోహం శబ్ద హమ్ జగమే లాయె | సార్ శబ్ద హమ్ గుప్త్ ఛుపాయె ||
సోహం ఊపర్ ఔర్ హై సత్ సుకృత్ ఏక్ నామ్ | సబ్ హంసోం కా జహా బాస్ హై బస్తీ హై బిన్ థామ్ ||

అర్థమేమనగా కబీర్ పరమేశ్వర్ గారు ఏమి చెప్పారంటే నేను "సోహం" నామాన్ని అవిష్కరించాను అంటే లోకంలోకి తీసుకొచ్చాను ప్రకటితం చేశాను. ఈ సోహం కన్నా పైన ఇంకా శ్రేష్టమైన నామం ఉన్నది. దానిని ఇప్పుడు నేను దాచి ఉంచాను. దీనిని ఈ సమయం వరుకు అంటే కలియుగం ఐదు వేల ఐదు వందల ఐదు సంవత్సరాలు గడిచేదాకా (1997వ సంవత్సరం నాటికి కలియుగం 5505 సంవత్సవరాలు పూర్తి అయి ఉన్నది) దాచి పెట్ట వలసి వచ్చినది. కబీర్ సాగర్ గ్రంథంలో పరమాత్మ ఏమి చెప్పారంటే:-

ధర్మదాస్ మేరీ లాఖ్ దుహాఈ సార్ శబ్ద బాహర్ నా జాఈ |
సార్ శబ్ద బాహర్ జో పరహీ | బిచలీ పీడీ హంస నహీ తిరహీ ||
సార్ శబ్ద తబ్ తక్ ఛుపాఈ | జబ్ పాంచ్ హజార్ పాంచ్ సౌ పాంచ్ కలయుగ్ న బీత్ జాఈ ||

అర్థమేమనగా కబీర్ గారు ఈ రెండు నామములు (సోహం మరియు సారశబ్దము) సంత్ ధర్మదాస్ గారికి చెప్పి యుండిరి, కాని ఇతరులకు చెప్పడానికి ఆదేశం ఇవ్వలేదు. కలియుగం యొక్క పైన చెప్పిన సమయం వరుకు సార శబ్దమును దాచి పెట్టి వుండాలి అని చెప్పి యుండిరి. ఒక వేల అలా చెయ్యక పోతే మధ్య తరము వారు అంటే 1997 సంవత్సరం నుండి ఏదైతే సత్య భక్తి మార్గము నడవాలో, ఈ తరం ప్రాణులు మోక్షాన్ని పొందలేరు. ఆ సమయం అంటే కలియగం యొక్క 5505 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత ఒక మహాపురుషుడు ఈ సార శబ్దమును నా ఆదేశంతో ఉపదేశకులకు బోదిస్తాడు. పూర్తి విశ్వం ఆ మహాపురుషుడు నుండి దీక్ష తీసుకుంటుంది.

ఆ సమయం నుండే కలియుగంలో సత్యయుగం మొదలవుతుంది. సర్వ నర-నారీలు శుద్ధ ఆత్మగల పరమాత్మకు భయపడేవారు పాపాలను వదిలి పుణ్యము మరియు పరమార్థము చేయు వారుగా వుంటారు. సర్వ ధర్మాలు మరియు జాతులు కలిసి ఒకే మానవ ధర్మము మరియు జీవమే మన జాతిగా అయ్యి వుంటుంది.

ఈ ప్రమాణము పవిత్ర కబీర్ సాగర్ గ్రంథము యొక్క అధ్యాయం "సూక్ష్మవేద్ భోద్" యొక్క పేజి-121 మరియు 178 లో ఉన్నది. ఋగ్వేదం మండలం 9 సూక్తం 94 మంత్రం 1:- ఈ మంత్రంలో ఏమి చెప్పారంటే పరమాత్మ తత్వజ్ఞానంతో (కృణాన: పవతె కవియన్ న వ్రజమ్) కవులతో సమానముగా ఆచరణ చేస్తూ తిరుగుతూ ప్రతి యొక్క ఆత్మలను పవిత్రం చేస్తారు.

ఋగ్వేదం మండలం 9 సూక్తం 20 మంత్రం 1 :-

ప్ర కవిర్దేవ్ వితయే అవ్యయ: వారేభి: అర్షతి సాహ్వాన్ విశ్వా: అభి స్ప్రుధ:

అర్థమేమనగా (ప్ర) వేద జ్ఞాన దాత కాల్ బ్రహ్మ కన్నా వేరే వారు (కవిర్దేవ్) కవిర్దేవ్ అంటే కబీర్ పరమేశ్వర్ (వారేభి:) శ్రేష్టమైన ఆత్మలకు (వితయె) భక్తి ధనము యొక్క ప్రాప్తి కోసము (అర్షతి) జ్ఞానము ఇస్తారు. అతడు (అవ్యయ:) అవినాశి అందరి రక్షకుడు. (సాహ్వాన్) సహన శీలుడు. (విశ్వా:) సర్వ తత్వజ్ఞాన హీనులను (స్ప్రుధ:) ఆధ్యాత్మిక జ్ఞాన గోష్టి యొక్క విశేష వాణి రూపి యుద్ధంలో (అభి) తిరస్కరిస్తారు, అంటే అజ్ఞానులను పరాజితులు చేస్తారు.

భావార్థము :- ఈ వేద మంత్రంలో కూడా ఇదే ప్రమాణము ఉన్నది ఏమనంటే, కవిర్దేవ్ అనగా కబీర్ పరమాత్మ మంచి ఆత్మలకు జ్ఞానము బోధిస్తారు. అజ్ఞానులను తిరస్కరిస్తారు అతడు కాల పురుషుడు కన్నా వేరై యున్నారు.

అజ్ఞానులను తిరస్కరించు ప్రమాణముతో కథ :-

## "శాస్త్రార్థ మహర్షి సర్వానంద్ మరియు పరమేశ్వర్ కబీర్ (కవిర్దేవ్) గారిది"

సర్వానంద్ పేరు గల ఒక మహర్షి ఉండెను. వారి తల్లి శ్రీమతి శారదా దేవీ ప్రారబ్ధం యొక్క పాప కర్మలు చేత బాధపడుతూ వుండేవారు. ఆమె కష్టాలను తొలగించుకోవడానికి అనేక పూజలు, మంత్ర-తంత్రాలు ఎన్నో సంవత్సరాలుగా చేసింది. శారీరక బాధ నివారణ కోసం వైద్యుల యొక్క మందులు కూడా తినింది, అయినా కూడా ఎటువంటి ఉపశమనం దొరకలేదు. ఆ సమయం నాటి మహర్షుల నుండి ఉపదేశం కూడా తీసుకుంది, అయినా సర్వ మహర్షులు అమ్మా శారదా ఈ నీ పాపపు కర్మలు ప్రారబ్ధ కర్మలుగా వున్నవి, దీనికి క్షమాపణ జరగదు, వీటిని అనుభవించ వలసిందే అని చెప్పారు. ఉదాహరణ చెప్పారు ఏమనంటే భగవంతుడు శ్రీ రాముడు బాలిని చంపాడు, ఆ పాప కర్మ యొక్క దండన శ్రీ రాముని (విష్ణువు) ఆత్మ శ్రీ కృష్ణుడుగా మారి అనుభవించింది. బాలీ ఆత్మ సికారీ గా జన్మ తీసుకుంది. అతడు శ్రీ కృష్ణుడి యొక్క పాదములో విషపూరితమైన బాణము ప్రయోగించి వధించాడు. ఈ విదంగా గురువులు, మహంతులు, సంత్-ఋషుల విచారము విని దు:ఖ పూరితమైన మనస్సుతో భక్తురాలు శారదా తన ప్రారబ్ధ పాపకర్మల యొక్క కష్టాలను ఏడుస్తూ -ఏడుస్తూ అనుబవించు చుండెను. ఒక రోజు తన స్వంత బంధువులు చెప్పడం ద్వారా కాశిలో (స్వయంభు) సశరీరులుగా ప్రకటితం అయిన(కవిర్దేవ్) కవిర్దేవ్ పరమేశ్వర్ అనగా కబీర్ ప్రభువు నుండి ఉపదేశం తీసుకున్నది. ఆ రోజే కస్టాలు తొలిగిపోయాయి. ఎందుకంటే పవిత్ర యజుర్వేదం అధ్యాయం 5 మంత్రం 32 లో వ్రాయబడింది ఏమనంటే "కవిరంఘారిరసి" అంటే (కవిర్) కవిర్దేవ్ అనగా కబీర్ ప్రభువు (అంఘారి) పాపము యొక్క శత్రువు (అసి) వున్నారు. తరువాత ఇదే పవిత్ర యజుర్వేదం అధ్యాయం 8 మంత్రం 13 లో వ్రాయబడింది ఏమనంటే, పరమాత్మ (ఎనస: ఎనస:) అధర్మము యొక్క అధర్మము అంటే పాపాముల కంటే పాపాములు గోర పాపములను కూడా సమాప్తం చేసేస్తాడు. ప్రభువు కవిర్దేవ్(కబీర్ పరమేశ్వర్) చెప్పారు, బిడ్డా శారదా ఈ సుఖము నీ భాగ్యంలో లేకుండెను, నేను నా భాండాగారం నుండి ప్రదానం చేశాను మరియు పాప నివారణ కోసం ప్రమాణం ఇచ్చారు. మీ పుత్రుడు మహర్షి సర్వానంద్ గారు ప్రభువు పాప క్షమాపణ(నాశనం) చేయలేరని చెపుతూ ఉంటాడు. నీవు నా దగ్గర ఉపదేశం పొంది ఆత్మ కల్యాణం పొందుము. భక్తురాలు శారదా గారు స్వయంగా వచ్చి పరమేశ్వర్ కబీర్ ప్రభువు (కవిర్దేవ్) నుండి ఉపదేశం తీసుకుని తన ఆత్మ కల్యాణం చేసుకున్నది. భక్తురాలు శారదా గారి పుత్రుడు మహర్షి సర్వానంద్ గారికి శాస్త్రార్థం అంటే తనకు చాలా కోరికగా ఉండెను. అతను తన సమకాలిన విద్వాంసులందరితో శాస్త్రార్థం చేసి అందరిని పరాజితులను చేశాడు. తరువాత ఆలోచించాడు. నేను విద్వానులందరినీ వోడించాను అని చెప్పుకోసగాడు. అప్పుడు సర్వానంద్ నేను ఎందుకు మా అమ్మ వద్ద నా పేరు సర్వాజీత్ అని పెట్టుకోకూడదు అని అనుకున్నాడు.

ఇలా ఆలోచించి తన అమ్మ గారైన శ్రీమతి శారదా గారి వద్దకు పోయి ప్రార్థించాడు. ఏమనంటే అమ్మ గారు, నా పేరు మార్చి సర్వాజీత్ అని పెట్టండి. అమ్మగారు చెప్పారు ఏమనంటే బిడ్డా సర్వానంద్ పేరు చెడ్డదా ? మహర్షి సర్వానంద్ గారు చెప్పారు అమ్మగారు, నేను సర్వ విధ్వాంశులను శాస్త్రార్థం లో పరాజితులను చేశాను. ఇందుకోసమే నా పేరు సర్వాజీత్ పెట్టండి. అమ్మగారు చెప్పారు ఏమనంటే బిడ్డా ఒక విద్యానుడు నా గురు మహారాజ్ కవిర్దేవ్(కబీర్ ప్రభువు) ను కుడా ఓడించు, తరువాత రాగానే నా పుత్రిడి పేరు సర్వాజీత్ పెట్టేస్తాను. అమ్మ గారి ఈ వచనాలు విని శ్రీ సర్వానంద్ ముందుగా అయితే నవ్వసాగాడు, మళ్ళీ చెప్పాడు అమ్మ గారు, నువ్వు కూడా వెర్రి దానివి. ఆ జులాహ (బట్టలు నేయువాడు) కబీర్ అయితే అశిక్షితుడు. అతనిని ఏమి ఓడించాలి? ఇప్పుడే వెళ్లి ఇప్పుడే వస్తాను.

మహర్షి సర్వానంద్ సర్వ శాస్త్రాలను ఒక ఎద్దుల బండిలో వేసుకొని ఆ వీది (Colony) లోకి వెళ్లారు. అందులో కబీర్ పరమేశ్వర్ గారి కుటీరం ఉండెను. పరమేశ్వర్ కబీర్ గారి పుత్రిక కమాలీ బావి వద్ద ఉండెను. ఆమె బావి నుండి నీరు తోడుతూ ఉండెను. సర్వానంద్ కు అప్పుడే చాలా దాహం అయినది. ఆతను అమ్మాయితో అన్నాడు ఏమనంటే అమ్మాయి! త్వరగా నీళ్ళు త్రాగించు, నా ప్రాణం పోయేలా వుంది. అమ్మాయి బకెట్ తో నీళ్ళు తోడి సర్వానంద్ కు త్రాగించింది. ఆ సమయంలో బట్టలు నేయువారి వీదిలోని వ్యక్తులు వారి-వారి ఇంట వద్ద నుండి చూస్తూ వుండినారు మరియు విచారం చేస్తూ వుండినారు ఏమనంటే ఇతను బ్రాహ్మణుడు అయి వున్నాడు పొరపాటున ఇక్కడి వచ్చేశాడు. దప్పిక తీరిన తరువాత సర్వానంద్ అటు-ఇటు చూశాడు ఏమనంటే ఈ బట్టలు నేయు వారి బావిలోని నీరు త్రాగుతూ వుండడం నన్ను ఎవరూ అయితే చూడ లేదు గదా ! చూస్తే నేమో చాలా మంది స్త్రీ-పురుషులు చూస్తూ వుండిరి, నవ్వుతూ వుండిరి. తన గౌరవాన్ని నిలుపుకోవడం అనే ఉద్దేశ్యంతో అడిగాగాడు ఏమనంటే ఓ అమ్మాయి ! ఇది ఏ కులస్థుల యొక్క బావి? కమాలీ చెప్పారు ఏమనంటే బ్రాహ్మణుల గారు ! బట్టలు నేయు వారి వీదిలో బట్టలు నేయు వారి బావియే వుంటుంది, బ్రాహ్మణుల ది వుండదు. సర్వానంద్ గట్టిగా అరుస్తూ చెప్పారు ఓ మూర్ఖ బాలికా ! ముందే ఎందుకు చెప్పలేదు, ఇది శూద్రుల బావి అని? నా ధర్మాన్ని నాశనం చేశావు. బాలికా కమాలీ చెప్పారు ఏమనంటే బ్రాహ్మణుల గారు ! అప్పుడు మీ ప్రాణులు పోయేలా వుండినది, ఇప్పుడు దప్పిక తీరిపోయకా జాతి గుర్తుకు వచ్చింది. సర్వానంద్ అన్నాడు ఏమనంటే ఓ బాలికా ! కబీర్ ఇల్లు ఎక్కడ వుంది? చెప్పండి. కమాలి చెప్పింది:-

కబీర్ కా ఘర్ సిఖర్ మే, జహాం సలైలీ గైల్ | పాంవ్ నా టికై పపీల్ (చీంటీ) కె, పండిత్ లాదై బైల్ ||

భావార్థము :- కమాలీ చెల్లలు ఏమనిచెప్పారంటే కబీర్ గారి వాస్తమైన ఇల్లు సత్యలోకం లో వుంది. అక్కడికి పోయే మార్గము జారిపోయేది. సత్య సాధన చేసి, వారి ఇంటిని చేరుకోగలము. అక్కడ చీమ కూడా పోజాలదు. మీరేమో ఎద్దుల బండి మీద గ్రంథాలు మోసుకొని తిరుగు తున్నారు. వీటిలో పరమాత్మ ప్రాప్తి యొక్క విదానం లేదు. సర్వానంద్ చెప్పాడు, బాలికా ! సరిగ్గా మాట్లాడు, ఈ కాలనీలో అతడు ఎక్కడుంటారో చెప్పు? కమాలీ చెల్లలు చెప్పారు ఏమనంటే ఓ బ్రాహ్మణ గారు ! నా వెంట రండి. నేను వారి కుమార్తెను. చెల్లలు కమాలీ తన ఇంటి ద్వారము వద్దకు వచ్చి చెప్పింది, రండి మహర్షి గారు ఇదే మా పరమపిత కబీర్ గారి ఇల్లు. శ్రీ సర్వానంద్ గారు, చెల్లలు కమాలీ ద్వారా తన చెంబును నీటితో నిండుగా నింపించాడు ఎంతగా అంటే ఒక వేళ చుక్క నీళ్ళు పోసినా బయటకు వచ్చేస్తాయి మరియు చెప్పాడు బిడ్డా ఈ చెంబు ను మెల్ల-మెల్లగా తీసుకుని వెళ్లి కబీర్ కు ఇవ్వు తరువాత వారు ఏమి సమాధానం ఇస్తారో నాకు తెలియపరచు. అమ్మాయి కమాలీ ద్వారా తీసుకొచ్చిన చెంబులో పరమేశ్వర్ కబీర్ (కవిర్దేవ్) గారు బట్టలు కుట్టుకునే పెద్ద సూదిని వేశారు, కొన్ని నీళ్ళు చెంబు నుండి భయటకు వచ్చి భూమి మీద పడ్డాయి మరియు చెప్పారు పుత్రీ ఈ చెంబును శ్రీ సర్వానంద్ గారికి తిరిగి ఇచ్చేయి. చెంబు తిరిగి తీసుకుని వచ్చిన అమ్మాయి కమాలీ తో సర్వానంద్ గారు అడిగారు ఏమనంటే, కబీర్ ఏమి సమాధానం ఇచ్చాడు? కమాలీ, ప్రభువు ద్వారా సూది వేయబడిన వృత్తాంతం వివరించింది. అప్పుడు మహర్షి సర్వానంద్ గారు, పరమ పూజ్య కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) ని అడిగారు ఏమనంటే మీరు నా ప్రశ్నకు ఏమి సమాధానం ఇచ్చారు? ప్రభువు కబీర్ గారు అడిగారు ఏమనంటే మీ ప్రశ్న ఏమిటి?

శ్రీ సర్వానంద్ మహర్షి గారు చెప్పారు "నేను సర్వ విద్వాంశులను శాస్త్రార్థంలో పరాజితులను చేశాను. నేను మా అమ్మ గారితో ప్రార్థించాను ఏమనంటే నా పేరు సర్వాజీత్ పెట్టండి. మా అమ్మ గారు మిమల్ని పరాజితులను చేసిన తరువాత నా పేరు మారుస్తాను అన్నది. మీ వద్దకు చెంబును పూర్ణంగా నింపి పంపడానికి గల తాత్పర్యం ఏమిటంటే నేను జ్ఞానములో ఎంత పరిపూర్ణుడునంటే ఎలా అయితే చెంబు నీటితో పూర్తిగా నింపబడి వున్నపుడు ఇందులో ఇంకా నీళ్ళు పట్టవు, అవి బయటకే వచ్చేస్తాయి అంటే నాతో జ్ఞాన చర్చా చేయడం వళ్ళ ఎటువంటి లాభమూ లేదు. మీ జ్ఞానము నాలో ఇమడదు, వ్యర్థముగా ప్రయత్నము చేయడమే. ఇందుకోసమే వోడిపోయానని రాసి ఇవ్వు, ఇందులోనే నీకు మేలు జరుగుతుంది.

పూజ్య కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) అన్నారు ఏమిటంటే మీరు పరిపూర్ణముగా నింపి పంపించిన చెంబులో సూది వెయ్యడంలో అభిప్రాయమేమంటే నా జ్ఞానము (తత్వజ్ఞానము) ఎంత బరువైనదంటే సూది చెంబులోని నీళ్ళను బయటకు నెట్టి క్రిందికి పోయి ఆగింది. ఈ ప్రకారముగానే నా తత్వజ్ఞానము మీ యొక్క అసత్య జ్ఞానాన్ని (లోకవేదం) తీసి వేసి మీ హృదయంలో వుండి పోతుంది. మహర్షి సర్వానంద్ గారు అన్నారు ప్రశ్న వేయండి. ఒక చాలా చర్చనీయ్యమైన విద్వాంశు డిని బట్టలు నేయు(దాణకోం) వారి మొహల్లె (కాలనీ) లోకి రావడం చూసి చుట్టు-ప్రక్కల ఎమీ తెలియని అశిక్షితులైన బట్టలు నేయువారు శాస్త్రార్థం వినడానికి ఒక్కటై గుమికూడిరి. పూజ్య కవిర్దేవ్ ప్రశ్నించారు:-

కౌన్ బ్రహ్మా కా పితా హై, కౌన్ విష్ణు కి మా | శంకర్ కా దాదా కౌన్ హై, సర్వానంద్ దే బాతాయే ||

సర్వానంద్ మహర్షి గారి జవాబు:- శ్రీ బ్రహ్మా గారు రజోగుణం మరియు శ్రీ విష్ణువు గారు సతోగుణ యుక్తుడు మరియు శ్రీ శివ గారు తమోగుణ యుక్తుడై యున్నారు. వీరు ముగ్గురూ అజర-అమరులు అంటే అవినాశులు, సర్వేశ్వర్-మహేశ్వర్-మృత్యుంజయులు. వీరి తల్లి-దండ్రులు ఎవరూ లేరు. మీరు అజ్ఞానులు. మీకు శాస్త్ర జ్ఞానము లేదు. ఎదో పనికిరాని ప్రశ్న వేశావు. అశిక్షితులై చేరి వున్న శ్రోతలు అందరూ చప్పట్లు కొట్టారు మరియు మహర్షి సర్వానంద్ గారిని సమర్థించారు.

పూజ్య కబీర్ ప్రభువు (కవిర్దేవ్) గారు చెప్పారు ఏమనంటే తమరు శ్రీమద్ దేవి భాగవత పురాణము లోని మూడవ స్కందము మరియు శ్రీ శివ పురాణము యొక్క 6వ మరియు 7వ రుద్ర సంహిత అధ్యాయాలు ప్రభువును సాక్షిగా చేసుకుని గీతా మీద చెయ్యి పెట్టి చదువు మరియు అనువాదం వివరించండి. మహర్షి సర్వానంద్ గారు పవిత్ర గీతా మీద చెయ్యి పెట్టి శపథం చేశారు ఏమనంటే వున్నది -వున్నట్లు వినిపిస్తాను.

పవిత్ర పురాణాలను ప్రభువు కబీర్ (కవిర్దేవ్) గారు చెప్పిన తరువాత ధ్యాన పుర్వకముగా చదివాడు. శ్రీ శివ పురాణము (గీతా ప్రెస్ ఘోరఖ్ పూర్ నుండి ప్రింటు చేయబడినది, అనువాదకులు శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దార్) లో పేజి నెం. 100 నుండి 103 లో రాసి వుంది ఏమనంటే సదాశివుడు అంటే కాల్ రూపి బ్రహ్మా మరియు ప్రకృతి (దుర్గా) యొక్క సంయోగము(బార్య-బర్తా వ్యవహారము) తో సతోగుణం శ్రీ విష్ణువు గారు, రజోగుణం శ్రీ బ్రహ్మా గారు మరియు తమోగుణం శ్రీ శివ గారి జననము అయినది. ఈ ప్రకృతి (దుర్గా) యే అష్టంగీ అని పిలవబడుతున్నది, త్రిమూర్తుల (ముగ్గరైన బ్రహ్మా, విష్ణు, శివ గారు) జనని అని పిలవబడుతున్నది.

పవిత్ర శ్రీమద్దేవి పురాణము (గీతా ప్రెస్ ఘోరఖ్ పూర్ నుండి ప్రింటు చేయబడినది, అనువాదకులు శ్రీ హనుమాన్ ప్రసాద్ పోద్దార్ మరియు చిమన్ లాల్ గోస్వామీ) మూడవ స్కందం లో పేజి నెం. 114 నుండి 123 వరుకు అందులో స్పష్టముగా వర్ణించబడినది ఏమిటంటే భగవానుడు విష్ణువు చెప్పుచున్నాడు ఏమిటంటే ఈ ప్రకృతి (దుర్గా) మా ముగ్గరికి తల్లి. నేను ఈమెను చిన్న పిల్ల వాడిగా వున్న సమయంలో చూశాను. అమ్మగారిని స్తుతిస్తూ శ్రీ విష్ణువు గారు అన్నారు, ఏమనంటే తల్లీ! నేను (విష్ణువు), బ్రహ్మా మరియు శివులము అయితే నాశనము కల వారము. మా యొక్క ఆవిర్భావము (జననము) మరియు తిరోభావము(మృత్యువు) జరుగుతుంది. మీరు ప్రకృతి దేవి అయి యున్నారు. భగవాన్ శంకరుడు ఇలా అన్నారు, ఓ మాతా ఒకవేళ బ్రహ్మా మరియు విష్ణువు మీ నుండే ఉత్పన్నులైతే నేను శంకరుడును కుడా మీ (దుర్గా) నుండే ఉత్పన్నం అయ్యాను. అనగా మీరు నాకు కుడా తల్లిగారు.

మహర్షి సర్వానంద్ గారు ఇంతకు ముందు వినీ వినిపించిన తప్పుడు శాస్త్ర విరుద్ధ జ్ఞానము (లోకవేదం) ఆధారముగా త్రిమూర్తులైన శ్రీ బ్రహ్మా, శ్రీ విష్ణువు మరియు శ్రీ శివులను అవినాశి మరియు జన్మించని వారని చెబుతూ వుండిరి. పురాణాలను కుడా చెదివే వారు అయినా కుడా అజ్ఞానీ గానే ఉండెను.

ఎందుకంటే బ్రహ్మ(కాలుడు) పవిత్ర గీతా అధ్యాయం 7 శ్లోకం 10లో చెప్పారు ఏమిటంటే సర్వ ప్రాణుల(ఏవైతే నా 21 బ్రహ్మండాలలో నా అధీనంలో ఉన్నవి) బుద్ధిని నేనే. ఎప్పుడు కావాలంటే అప్పుడు జ్ఞానాన్ని ప్రదానం చేస్తాను మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు అజ్ఞానాన్ని నింపుతాను. ఆ సమయమున పూర్ణ పరమాత్మ ద్వారా పురాణాల యొక్క అధ్యాయాలు మరియు పేజీలు చెప్పిన తరువాత కాలుడి (బ్రహ్మ) యొక్క ప్రభావము తొలిగిపోయింది మరియు సర్వానంద్ గారికి స్పష్టమైన జ్ఞానము తెలిసింది. వాస్తవంలో అలానే రాసి ఉంది. అయినా గౌరవహాని కలుగుననే భయంతో ఇలా అన్నాడు నేను అంతా చదివేశాను. అలా ఎక్కడా రాయలేదు. కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) తో చెప్పారు నీవు అబద్ధకుడివి. నీకేమి తెలుసు శాస్త్రార్థం గురించి? మేము ప్రతిరోజూ చదువుతాము. తరువాత ఏమైనదంటే, సర్వానంద్ గారు ధారా ప్రవాహంలా సంస్కృతం చెప్పడం మొదలు పెట్టాడు. 20 నిమిషాల పాటు కంఠస్థము చేసిన ఇంకేవో వేదవాణీలను చెప్పుతూ వున్నాడు, పురాణాము వినపించలేదు.

పూర్తిగా గుమిగూడిన వెర్రి బాగులైన శ్రోతలు సంస్కృతం భాషను కూడా అర్థం చేసుకోలేకుండా పోతున్నవారు, ప్రభావితమై సర్వానంద్ మహర్షి గారిని సమర్థిస్తూ వాహ్-వాహ్ మహజ్ఞాని అనడం మొదలు పెట్టారు. భావార్థం ఏమిటంటే పరమేశ్వర్ కబీర్ (కవిర్దేవ్) గారిని పరాజితులు చేశారు మరియు మహర్షి సర్వానంద్ గారిని విజయం ప్రకటించారు. పరమ పూజ్య కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) గారు ఇలా చెప్పారు సర్వానంద్ గారు మీరు పవిత్ర గీతా మీద ప్రమాణం చేశారు, అది కుడా మరిచిపోయారు. ఎప్పుడైతే మీ ముందు రాసి వున్న శాస్త్రాల సత్యాన్ని కూడా ఒప్పుకోవట్లేదు, నిద్రపోతున్న వ్యక్తిని మేలుకొలపగలము, ఎవరైతే కావాలనే సాకుతో నిద్రపోతున్నాడో వాడిని నిద్రలేపలేము.

కబీర్ జాన్ బూఝ్ సాచీ తజే కరై ఝూట్ సే నేహ్ | తాకీ సంగతి హె ప్రభు స్వపన్ మే బీ న దె ||

ఇందుకోసమే ఓ సర్వానంద్ ! నేను ఓడిపోయాను నువ్వు గెలిచావు.

ఒక జమిందారుడి కుమారుడు 7వ తరగతి చదువుతూ ఉండెను. అతడు కొన్ని ఆంగ్లము పదాలను నేర్చుకొని ఉండెను. ఒక రోజు ఇద్దరూ తండ్రీ-పుత్రులు పొలంలోకి ఎద్దుల బండి తీసుకుని పోవుచుండిరి. ఎదురుగా ఒక ఆంగ్లము వాడు కారు తీసుకుని వచ్చాడు. అతడు ఎద్దుల బండివారితో ఆంగ్లము బాషలో దారి తెలుసుకోవాలి అనుకున్నాడు. తండ్రి కుమారుడితో అన్నాడు, బిడ్డా ఈ ఆంగ్లము వాడు తనకు తాను చాలా ఎక్కువ చదువుకున్న వాడిగా చూపించాలనుకుంటున్నాడు. నీవు కూడా ఆంగ్లము బాష తెలిసిన వాడివి. వీడి గర్వాన్ని అణిచి వేసేయి. ఆంగ్లము మాట్లాడి వినిపించు. రైతు కుమారుడు ఆంగ్లములో ఆరోగ్యము బాగాలేదు అనే సెలవు చీటీ పూర్తిగా వినిపించేశాడు. ఆంగ్లము వాడు ఆ పిల్ల వాడి తెలివి తక్కువను అర్థం చేసుకుని అడుగుచున్నాడు దారి, వినిపిస్తున్నాడు ఆరోగ్యము యొక్క సెలవు ప్రార్థనా పత్రము. తన కారు తీసుకుని నెత్తి బాదుకుంటూ వెళ్లి పోయాడు. అప్పుడు రైతు తన విజేత పుత్రుని యొక్క నడుము తడుతూ మరియు అన్నాడు, వాహ్ బిడ్డా ! నా జీవితాన్ని సఫలం చేశావు. ఈ రోజు నువ్వు ఆంగ్లము వాడిని ఆంగ్లములో ఓడించావు. అప్పుడు పుత్రుడు అన్నాడు నాన్న గారు నాకు మై బెస్ట్ ఫ్రెండ్ ఎస్సే (నా ప్రియ మిత్రుడు సారాంశం) కూడా గుర్తుకు ఉన్నది. అది వినిపించి ఉండింటే ఆంగ్లము వాడు కారు వదిలి పారిపోయేవాడు. ఇదే విదముగా కవిర్దేవ్ గారు అడుగు చున్నారు ఒకటి మరియు సర్వానంద్ గారు సమాదానము ఇచ్చుచున్నారు వేరొకటి. ఈ విదంగా శాస్త్రార్థం తత్వజ్ఞానమును గందరగోళంలో పెట్టింది.

పరమ పూజ్య కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) ఇలా చెప్పారు సర్వానంద్ గారు మీరు గెలిచారు నేను ఓడిపోయాను. మహర్షి సర్వానంద్ గారు చెప్పారు రాసి ఇవ్వు, నేను పనికిరాని పనులు చెయ్యను. పరమాత్మ కబీర్ (కవిర్దేవ్) గారు ఇలా చెప్పారు కృపతో ఇది కూడా మీరే చేయండి. రాసుకోండి ఏమి రాసుకోవాలో, నేను వేలి ముద్ర వేస్తాను. మహర్షి సర్వానంద్ గారు ఏమి రాసుకున్నారంటే శాస్త్రార్థంలో సర్వానంద్ విజయం పొందాడు మరియు కబీర్ సాహెబ్ పరాజితులు అయ్యారు మరియు కబీర్ పరమేశ్వర్ ద్వారా వేలి ముద్ర వేయించుకున్నారు. తమ అమ్మ గారి వద్దకు పోయి సర్వానంద్ గారు ఇలా అన్నారు, అమ్మ గారు తీసుకోండి తమ గురుదేవులను పరాజితులను చేసిన ప్రమాణము. భక్తమతి శారదా గారు చెప్పారు బిడ్డా చదివి వినిపించు. ఎప్పుడైతే సర్వానంద్ గారు చదివారో అందులో రాసి వున్నది ఏమిటంటే శాస్త్రార్థం లో సర్వానంద్ పరాజితులు అయ్యారు మరియు కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) విజయం పొందారు.

సర్వానంద్ గారి అమ్మ  గారు చెప్పారు బిడ్డా నీవేమో చెబుతూ ఉంటివి నేను విజయం పొందాను, నీవైతే పరాజితుడు అయి వచ్చావు. మహర్షి సర్వానంద్ గారు చెప్పారు, అమ్మగారు నేను చాలా రోజుల నుండి శాస్త్రార్థం లో వ్యస్తుడే వుంటిని, ఇందుకనే నిద్ర మత్తులో  రాయడం వల్ల నా వల్ల తప్పు జరిగింది. మళ్ళీ పోతాను మరియు సరిగ్గా రాసుకుని వస్తాను. అమ్మగారు నిబందన పెట్టినది ఏమిటంటే విజయం పొందినట్లు రాసి వున్న ప్రమాణం ఇస్తేనే నేను ఒప్పుకుంటాను, నోటి మాట ఒప్పుకోను. మహర్షి సర్వానంద్ గారు మళ్ళీ వెళ్లారు మరియు చెప్పారు కబీర్ సాహెబ్ నేను వ్రాయటంలో తప్పుగా రాశాను మళ్ళీ రాయవలసి  వుంటుంది. కబీర్ సాహెబ్ గారు చెప్పారు మళ్ళీ రాసుకో. సర్వానంద్ గారు మళ్ళీ రాసి వేలిముద్ర వేయించుకుని అమ్మ వద్దకు వచ్చేసరికి చూడగా మళ్ళీ వ్యతిరేకంగా కనిపించింది. చెప్పాడు, అమ్మ గారు మళ్ళీ వెళ్తాను. మూడవ సారి రాయించుకుని తెచ్చాడు మరియు ఇంటిలోకి ప్రవేశించక ముందే చదివాడు సరిగ్గా రాసి వుంది. సర్వానంద్ గారు ఆ కాగితం నుండి దృష్టి మళ్ళించలేదు మరియు నడుచుకుంటూ తన ఇంటిలోనికి ప్రవేశం అవుతూ వుండగా చెప్పసాగాడు  అమ్మ గారు చదవమంటారా, ఇలా అంటూ చదవ సాగాడు అయితే అతని కళ్ళ ముందే అక్షరాలు మారిపోయాయి. మూడవ సారి కూడా ఈ ప్రమాణమే రాసి వుంది ఏమనంటే శాస్త్రార్థం లో సర్వానంద్ ఓడిపోయారు మరియు కబీర్ సాహెబ్ గెలిచారు. సర్వానంద్ మాట్లాడలేక పోయాడు. అప్పుడు అమ్మగారు చెప్పారు పుత్రా మాట్లడవెందుకు? చదివి వినిపించు ఏమి రాసి వుంది? అమ్మకు తెలుసు ఏమిటంటే అమాయక పుత్రుడు పర్వతంతో తలపడటానికి వెళ్ళుతున్నాడని, అమ్మగారు సర్వానంద్  గారితో ఇలా చెప్పారు కుమారా పరమేశ్వర్ లు వచ్చారు, పోయి చరణాల మీద పడి నీ తప్పుకి క్షమాపణ కోరుకో మరియు ఉపదేశం తీసుకుని నీ జీవితాన్ని సఫలం చేసుకో. సర్వానంద్ గారు తమ తల్లి గారి పాదాలపై పడి ఏడవడం మొదలు పెట్టాడు మరియు చెప్పాడు  అమ్మగారు వీరైతే స్వయం ప్రభువులు గానే వచ్చి యున్నారు. మీరు నాతో కూడా రండి, నాకు సిగ్గుగా అనిపిస్తుంది. సర్వానందుల వారి అమ్మ వారి పుత్రుని తనతో తీసుకుని ప్రభువు కబీర్ వద్దకు వెళ్ళింది మరియు సర్వానందుల వారికి కూడా కబీర్ పరమేశ్వర్ నుండి ఉపదేశం ఇప్పించింది.అప్పుడు మహర్షి అని పిలువబడే అమాయకపు ప్రాణికి పరమాత్మ చరణాల వద్దకు రావడడం వల్లనే మేలు జరిగింది. పూర్ణ బ్రహ్మ కబీర్ పరమేశ్వర్  (కవిర్దేవ్) అన్నారు, సర్వానంద తమరు అక్షర జ్ఞానం యొక్క ఆధారంగా కూడా శాస్త్రాలను అర్థం చేసుకోలేదు. ఎందుకంటే నా శరణులోకి రానంత వరుకు బ్రహ్మ (కాలుడు) ఎవ్వరి బుద్ధిని పుర్ణంగా వికసించనివ్వడు. ఇప్పుడు మళ్ళి ఇవే పవిత్ర వేదాలను ఇంకా గీతా మరియు పవిత్ర పురాణాలను చదవండి. ఇప్పుడు నీవు బ్రాహ్మణుడు అయ్యావు. "బ్రాహ్మణ సోఈ బ్రహ్మ పహచానె"  పూర్ణ పరమాత్మను గుర్తించి తమ ఆత్మ కల్యాణం చేసుకునే వాడే బ్రాహ్మణుడు.

విశేషము:- ఈ రోజు **2013** సంవత్సరము నుండి సుమారు **608** సంవత్సరముల పూర్వం ఇవే పవిత్ర వేదాలు, పవిత్ర గీతా ఇంకా పవిత్ర పురాణాలలో వ్రాసిన జ్ఞానము కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) గారు తన సాధారణ వాణిలో కూడా ఇచ్చారు. (ఎప్పుడైతే వారికి ఐదు సంవత్సరాలు గడిచిందో, ఆ సమయం నుండే అమృత జ్ఞానం చెప్పడం మొదలు పెట్టాడు. అది **1493** లో ధర్మదాస్ గారి ద్వారా రాయబడింది.) అది ఆ సమయం నుండి ఈ రోజు వరుకు వున్న మహర్షులు వ్యాకరణ దోష యుక్తమైన బాష అని చెప్పి చదవడం అనవసరం అనుకున్నారు మరియు కబీర్ అజ్ఞాని అన్నారు, ఇతనికి అక్షర జ్ఞానమే లేదు. ఇతనికేమి తెలుసు సంస్కృతం బాషలో శాస్త్రాలలో దాగి వున్న గూడ రహస్యాలు, మేము విద్వాంసులము. మేము చెప్పిందే శాస్త్రాలలో రాశారు మరియు శ్రీ బ్రహ్మ, శ్రీ విష్ణు మరియు శ్రీ శివగారికి ఎవరూ తల్లి-తండ్రి లేరు. వీరు అజన్ములు-అజర-అమరులు-అవినాశులు మరియు సర్వేశ్వర్, మహేశ్వర్, మృత్యుంజయులు. సర్వ సృష్టి రచన చేసేవారు, మూడు గుణాల యుక్తులు, మొదలైన వాఖ్యాలు బల్ల గుద్ది ఇప్పుడు వరుకు చెప్పుతూ వుండిరి. ఈ రోజు ఇవే పవిత్ర గ్రంథాలు మన దగ్గర వున్నవి. వాటిలో ముగ్గురు ప్రభువుల (రజోగుణ శ్రీ బ్రహ్మ గారు, సతోగుణ శ్రీ విష్ణువు గారు, తమోగుణ శ్రీ శివ గారు) ల యొక్క తల్లి-తండ్రుల వివరణ స్పష్టముగా వుంది. ఆ సమయంలో మన పుర్వజులు ఆశిక్షితులు అయి వుండినారు మరియు శిక్షిత వర్గాలకు శాస్త్రాల యొక్క పూర్ణ జ్ఞానము లేకుండెను. అయినా కూడా కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) ద్వారా చెప్పబడిన సత్యజ్ఞానమును కావాలనే అబద్ధమని చెప్పారు. ఏమని చెప్పేవారంటే, కబీర్ అబద్ధం చెప్పుచున్నారు, శ్రీ బ్రహ్మ, శ్రీ విష్ణువు, శ్రీ శివ గారికి తల్లి-దండ్రులు ఉన్నారని ఏ శాస్త్రాలలో రాయలేదు.

"కబీర్ గారు త్రిమూర్తుల యొక్క జన్మకథ వినిపించుట"

ఈ రోజు సర్వ మానవ సమాజము (అన్నా-చెల్లెళ్ళు, బాలురు, యువకులు మరియు వృద్దులు, కొడుకు మరియు కూతుళ్ళు) శిక్షితులై యున్నారు. కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) సాహెబ్ గారి అమృత వాణిలో కబీర్ సాగర్ గ్రంథములో రాసిన విదంగా శాస్త్రాలలో రాసి ఉండలేదు అని ఈ రోజు ఎవ్వరు కూడా అనలేరు.

పూజ్య కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) యొక్క అమృతవాణి:-

ధర్మదాస్ యహ్ జగ్ బౌరానా | కోఈ న జానె పద్ నిర్వానా ||
యహీ కారన్ మై కథా పసారా | జగసే కహియొ ఏక్ రామ్ నియారా ||
యహీ జ్ఞాన్ జగ్ జీవ్ సునావో | సబ్ జీవోంకా బరమ్ నసావో ||
బరమ్ గయే జగ్ వేద్ పురానా | ఆది రామ్ కా భేద్ న జానా ||
రామ్ రామ్ సబ్ జగత్ బఖానె | ఆది రామ్ కోఈ బిర్లా జానె ||
జ్ఞానీ సునె సో హిరదై లగాఈ | మూర్ఖ్ సునె సో గమ్య నా పాఈ ||
అబ్ మై తుమసే కహో చితాఈ | త్రయదేవన్ కీ ఉత్పతి బాఈ ||
కుఛ్ సంక్షేప్ కహో గుహరాఈ | సబ్ సంశయ తుమ్హారె మిట్ జాఈ ||
మా అస్టంగీ పితా నిరంజన్ | వె జమ్ దారుణ్ వంసన్ అంజన్ ||
పహిలే కీన్ హ నిరంజన్ రాఈ | పీచేసే మాయా ఉపజాఈ ||
మాయా రూప్ ధేఖ్ అతి శోభా | దేవ్ నిరంజన్ తన్ మన్ లోభా ||
దేవ్ నిరంజన్ కిన్హా భోగ్ విలాసా | అష్టాంగీ కో రహీ తబ్ ఆసా ||
తీన్ పుత్ర్ అస్టంగి జాయే | బ్రహ్మ విష్ణు శివ్ నామ్ ధరాయే ||
తీన్ దేవ్ విస్తార్ చలాయే |ఇనమే యహ్ జగ్ ధోఖా ఖాయే ||
పురుష్ గమ్య కైసే కొ పావై | కాల్ నిరంజన్ జగ్ భరమావై ||
తీన్ లోక్ అపనే సుత్ దీన్హా | సున్న్ నిరంజన్ బాసా లీన్హా ||
అలక్ నిరంజన్ సున్న్ టికానా | బ్రహ్మ, విష్ణు , శివ్ భేద్ న జానా ||
తీన్ దేవ్ సో ఉస్కో ధావే | నిరంజన్ కా వె పార్ నా పావే ||
అలఖ్ నిరంజన్ బడా బాట్పారా | తీన్ లోక్ జివ్ కిన్హా ఆహారా ||
బ్రహ్మ విష్ణు శివ్ నహీ బచాయే | సకల్ ఖాయ్ పున్ ధూర్ ఉడాయే ||
తిన్కే సుత్ హై తీనోం దేవా | అంధర్ జీవ్ కరత్ హై సేవా ||
అకాల పురుష్ కాహు నహిం చీన్హా | కాల్ పాయ్ సబ్హీ గాహ్ లీన్హా ||
బ్రహ్మ కాల్ సకల్ జగ్ జానే | ఆది బ్రహ్మ కో నా పహిచానే ||
తీనోం దేవ్ ఔర్ ఔతారా | తాకో బజె సకల్ సంసారా ||
తీనోం గుణ కా యహ్ విస్తారా | ధర్మదాస్ మై కహో పుకారా ||
గుణ తీనోం కీ భక్తి మే, బూల్ పరో సంసార్ |
కహై కబీర్ నిజ నామ్ బిన్, కైసే ఉతరై పార్ ||

అటు తరువాత మహర్షి సర్వానందుల వారు నాలుగు వేదాలను తత్వజ్ఞానంతో అర్థం చేసుకున్నాడు. స్వయం వాస్తవికత నుండి పరిచయం అయ్యాడు. కబీర్ బట్టలు నేయు వాని శిష్యుడైయ్యాడు మరియు ఈ సత్యజ్ఞానాన్ని అన్యులకు కుడా తెలియజేసాడు.

పైన చెప్పబడిన వాణి యొక్క భావార్థము:- కబీర్ పరమేశ్వర్ గారు సం,, 1398-1518 వరుకూ సంసారంలో ఉంటూ తమ సమకాలికులై యుండిన పరమ భక్తుడు ధర్మదాస్ గారికి చెప్పారు. {ధర్మదాస్ గారు కుడా శ్రీ విష్ణువు అవతారమైన శ్రీ కృష్ణుడి గారి పరమ భక్తుడై వుండిరి. తరువాత సత్యాన్ని తెలుసుకొని కబీర్ పరమేశ్వర్ గారి శరణులోకి వచ్చిరి.} కబీర్ గారు అన్నారు ఓ ధర్మదాస్ ! ఈ సర్వ సంస్తారము యదార్ధ ఆధ్యాత్మిక జ్ఞానము లేని కారణముగా విచిలితమై ఉన్నది. ఎవరికీ గాని మోక్ష మార్గము తెలియదు. ఇందుకోసమే నేను నీకు ఈ కథ వినిపించాను. పూర్ణ పరమాత్మ ఈ దేవతలకూ మరియు కాల్ బ్రహ్మ కన్నా వేరై యున్నాడు. (ఈ ప్రమాణమే గీతా అధ్యాయము 15 శ్లోకం 16-17 లో ఉన్నది.)

ఓ ధర్మదాస్ ! ఈ కథను నీవు జగత్తులో వున్న భక్తులకు వినుపించు. వారి యొక్క బ్రమను నివారించు. ఇప్పుడు నేను (కబీర్ గారు) నీకు ముగ్గురు దేవతల (బ్రహ్మ, విష్ణువు మరియు శివుడు) ఉత్పత్తి యొక్క సంక్షిప్త కథ వినిపిస్తాను, దాని ద్వారా నీ సర్వ బ్రమలు తొలిగిపోతాయి. బ్రహ్మ, విష్ణువు మరియు శివుల యొక్క తల్లి గారైతే దుర్గా దేవి మరియు తండ్రి గారు జ్యోతి నిరంజన్ అంటే కాల్ బ్రహ్మ.

నేను (కబీర్ గారు) మొదట జ్యోతి నిరంజన్(కాల్ బ్రహ్మ)ను ఉత్పన్నం చేశాను. అటు తరువాత దుర్గా దేవి (అష్టంగీ)ని ఉత్పత్తి చేశాను. ఇద్దరినీ యవ్వనులుగా ఉత్పత్తి చేశాను. కొంత సమయం తరువాత జ్యోతి నిరంజన్ దేవి దుర్గా సౌందర్యానికి ఆకర్షితుడై దుర్గా దేవితో భోగ-విలాసం (Sex) చేశాడు. మాయ (దుర్గా దేవి) గర్భము ధరించింది. అష్టంగీ దేవి ముగ్గురు పుత్రులకు జన్మనిచ్చింది. వారికి బ్రహ్మ, విష్ణువు మరియు శివుడు అని పేర్లు పెట్టింది.

వారు ముగ్గురు పుత్రులూ తమ తండ్రి కాల్ నిరంజన్ యొక్క కార్యాన్ని చేస్తున్నారు అంటే జీవుల ఉత్పత్తి, స్థితి మరియు సంహారము కార్యము చేయుచున్నారు. ఈ ముగ్గురు దేవతల చేత ప్రబావితులై వీరినే సర్వేశ్వరులని నమ్మి వీరినినే పొగడుతూ మరియు భక్తి సాధన చేస్తునారు. దీని కారణంగా భక్తులందరూ మోసపోతున్నారు. పూర్ణ పరమాత్మ జ్ఞానము జీవుడికి ఎలా తెలుస్తుంది? ఎందుకు తెలియదంటే కాల్ నిరంజన్ సర్వ జగత్తునూ మోసం చేశాడు. ఇతడు ఒక బ్రహ్మండములో పైన సూన్య స్థానము మీద తన యోగ మాయ చేత దాగి ఉంటాడు. తన వాస్తవిక రూపంలో ఎవ్వరి ముందుకూ రాడు. (ఇదే ప్రమాణము గీతా అధ్యాయము 7 శ్లోకం 24-25 లో ఉన్నది.) నేను ఎప్పుడూ గాని ఎవరికీ గాని దర్శనం ఇవ్వను, ఇది నా అటల నియమము అని ఇతను ప్రతిజ్ఞ చేసి వున్నాడు. ఈ కారణం చేతనే శ్రీ బ్రహ్మ గారు, శ్రీ విష్ణువు గారు మరియు శ్రీ శివుడు గారు పరమాత్మ ప్రాప్తి కోసం సాధన చేస్తారు. వారికి కుడా ఇప్పటి వరుకూ తమ తండ్రి గారి దర్శనం కాలేదు. నేను నీకు చెపుతున్న ఈ రహస్య జ్ఞానము వీరికి కుడా లేదు. ఈ కాల్ నిరంజన్ ను అలఖ్ నిరంజన్ అని కుడా అంటారు. ఇతను పెద్ద నాటకాల వాడు అంటే మోసగాడు. ఇతను దేవి దుర్గాతో దుర్వ్యవహారము చేశాడు. ఈ కారణంగా ఇతనికి శాపం తగిలింది, ప్రతిరోజు ఒక లక్ష మానవ శరీరాలు తినాలి మరియు లక్షా 25 వేల జీవులను ఉత్పన్నం చేయాలి. ఇతడు తన ముగ్గురు పుత్రులను(శ్రీ బ్రహ్మ, విష్ణువు మరియు శివుడు) కుడా తింటాడు అంటే వారిని కుడా చంపుతాడు. వీరు దేవి దుర్గా మరియు కాల్ బ్రహ్మ యొక్క ముగ్గురు పుత్రులు. తత్వజ్ఞానమనే కళ్ళు లేని వ్యక్తులు ఈ ముగ్గురు దేవతలను అజరులు, అవినాశులు మరియు స్వర్గానికి యజమానులు అనుకోని మోసపోతున్నారు.

అకాల పురుషుడు అంటే ఎవరికైతే కాల(నాశనము) ఎప్పుడూ కూడా జరగదో, ఆ సత్య పురుషుడి గురించి ఎవ్వరికీ తెలియదు. వారి గురించి ఎవ్వరూ ఆలోచించలేదు. కాలుడు అంటే క్షర పురుషుడు(నాశనము)ను అందరూ స్వీకరించారు. నిరాకార పరమాత్మ అని ఇతడి గురించి అందరికీ తెలుసు, కాని ఆది దివ్య పురుషుడి (గీతా అధ్యామము 8 శ్లోకం 3,8,9,10,20,21,22, అధ్యాయము 18 శ్లోకం 62 మరియు అధ్యాయము 15 శ్లోకం 1-4, 16-17 లో చెప్పబడిన పూర్ణ బ్రహ్మ) ని ఎవ్వరూ గుర్తు పట్టలేదు. తెలివిలేని ప్రాణులు పూర్ణ మోక్షం ప్రసాదించ లేని ఈ ముగ్గురు దేవతల భక్తి చేస్తారు మరియు వారి యొక్క అవతారాల (రాముడు, కృష్ణుడు మొదలగునవి) భక్తి పూర్తి సంసారము చేస్తున్నది.

కబీర్ పరమేశ్వర్ గారు చెప్పుచున్నారు ఓ ధర్మదాస్ ! ఇది ముగ్గురు దేవతల యొక్క విస్తారమైన వర్ణన. నేను అరిచి-అరిచి చెప్పుచున్నాను. అందరికి వినిపిస్తున్నాను. పూర్ణ పరమాత్మ యొక్క నిజమైన పేరు అంటే సత్యమైన మంత్రము లేకుండా ఈ భవ సాగరాన్ని ఎలా దాటగాలము? అనే విసయాన్ని ఈ మూడు గుణాలు అంటే రజోగుణం బ్రహ్మ, సతోగుణం విష్ణువు మరియు తమోగుణం శివుడు యొక్క భక్తిలో అందరూ మరిచి పోయారు.

కబీర్ తీన్ దేవ్ కీ జో కరతే భక్తి, ఉనకీ కబహు నా హోవే ముక్తి |

అంటే కబీర్ పరమాత్మ ఏమి చెప్పారంటే ఈ ముగ్గురు దేవతలు (బ్రహ్మ, విష్ణువు మరియు శివడు) భక్తి ఎవరైతే చేస్తారో, వారికి ముక్తి ఎన్నటికీ లబించదు. గీతా అధ్యాయము 7 శ్లోకం 12-15 మరియు 20-23 లో కూడా ఇదే ప్రమాణం వుంది ఏమనంటే ఏ సాధకుల యొక్క జ్ఞానము మూడు గుణాలు అంటే రజోగుణం బ్రహ్మ, సతోగుణం విష్ణువు మరియు తమోగుణం శివుడు నుండి దొరికే క్షణిక లాభంతో ఓడిపోయి వున్నారో, వారు రాక్షస స్వబావమును ధరించి యున్న మనుష్యులలో నీచులు, ధూషితమైన కర్మచేయు మూర్ఖులు నా భక్తి కూడా చేయరు. (గీతా జ్ఞాన దాత చెప్పారు) తన భక్తిని గీతా జ్ఞానము చెప్పేవారు అధ్యాయము 7 శ్లోకం 18 లో అనుత్తము(Bad) అని చెప్పారు.

ఇదే పరమేశ్వర్ కబీర్ గారు పై తత్వజ్ఞానములో చెప్పారు.

"గీతా లో ముగ్గురు దేవతల భక్తి చేయకూడదు అనే ప్రమాణము"

ప్రశ్న-16: రజోగుణం బ్రహ్మ, సతోగుణం విష్ణువు మరియు తమోగుణం శంకర్(శివుడు) ల యొక్క పూజ (భక్తి) చేయాలా?

జవాబు: చెయ్యకూడదు.

ప్రశ్న-1: రజోగుణం బ్రహ్మ, సతోగుణం విష్ణువు మరియు తమోగుణం శంకర్(శివుడు) ల యొక్క పూజ (భక్తి) చెయ్యకూడదు అని ఎక్కడ ప్రమాణం వుంది?

